ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 24.04.2024 సమయం: 13-10 గంటలు

ముఖ్యాంశాలు

1.రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల్లో నామినేషన్లు దాఖలు చేసేందుకు గడువు రేపటితో ముగుస్తుంది.

2. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర రావు బస్సు యాత్ర తెలంగాణ భవన్ నుంచి ప్రారంభం అవుతుంది.

3. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం అవకతవకల పై ఏర్పాటు చేసిన కమీషన్ నేటి నుంచి 27వ తేదీ వరకు న్యాయ విచారణ చేయనుంది.

4. ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలు ఈరోజు విడుదల అయ్యాయి . పరీక్షా ఫలితాల్లో బాలికలు పైచేయి సాధించారు.

NOMINATIONS GADUVU

రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికలకు , ఆంధ్రప్రదేశ్ లో అ సెంబ్లీ, లోక్ సభ ఎన్నికలకు నామినేషన్ల దాఖలు చేసేందుకు గడువు రేపటితో ముగియనుంది. ఈనెల 18న ప్రారంభమైన నామినేషన్ల దాఖలు ప్రక్రియ నేడు ఆరో రోజుకు చేరుకుంది. శుక్రవారం అధికారులు వాటిని పరిశీలించనున్నారు. అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకునేందుకు ఈ నెల 29 వరకు గడువు ఉంది. సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా నాలుగో దశలో తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ తోపాటు బీహార్, ఝార్ఖండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, యూపీ, బెంగాల్, జమ్మూకశ్మీర్ రాష్ట్రాల్లోని మొత్తం 96 లోక్‌సభ స్థానాలకు మే 13వ తేదీన పోలింగ్ జరగనుంది. వీటితో పాటు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతాయి. కాగా ....తెలంగాణలో 17 లోక్‌సభ స్థానాలకు నిన్న సాయంత్రం దాకా 415 నామినేషన్లు దాఖలు అయ్యాయి. ఆంధ్రప్రదేశ్ లోని 25 పార్లమెంట్ స్థానాలకు 417 నామినేషన్లు దాఖలు అయ్యాయి.

ఆంధ్రప్రదేశ్ లోని 175 అసెంబ్లీ నియోజక వర్గాలకు 2 వేల 350 నామినేషన్లు దాఖలు అయినట్లు అధికారులు తెలిపారు.

DESK

ADD NOMINATIONS

మెదక్ జిల్లా పార్లమెంట్ నియోజకవర్గానికి బిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి ఈ రోజు రెండు సెట్ల నామినేషన్ దాఖలు చేశారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పార్లమెంటు స్థానానికి బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ ఈరోజు నామినేషన్ దాఖలు చేశారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి , కరీంనగర్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ రేపు నామినేషన్ వేస్తారు. ఈ నామినేషన్ కార్యక్రమానికి గుజరాత్ ముఖ్యమంత్రి భూపేందర్ పటేల్ హాజరు కానున్నట్లు కరీంనగర్ పార్లమెంట్ నిఓయోజక వర్గ కన్వీనర్ బి. ప్రవీణ్ రావు తెలిపారు.

PTC ADB, PTC NGRKRNL, PTC KRMNR, PTC SRD, PTC MDK

ADD NOMINATIONS MADHAVI LATHA

కేంద్ర మంత్రి బిజేపి సీనియర్ నాయకులు అనురాగ్ సింగ్ ఠాకూర్ హైదరాబాద్ బీజేపీ అభ్యర్థి K మాధవీలత నామినేషన్ ర్యాలీలో పాల్గొన్నారు. హైదరాబాద్ గుల్జార్ హౌస్ నుంచి ప్రారంభం అయిన ర్యాలీ హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగుతోంది. కార్యకర్తలు పెద్దసంఖ్యలో ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

MSL

ADD NOMINATIONS KTR

మల్కాజ్ గిరి పార్లమెంట్ స్థానం నుంచి గతంలో ఎన్నికైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజక వర్గానికి ఏమీ చేయలేదని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ తారకరామరావు విమర్శించారు. మల్కాజ్ గిరి పార్లమెంట్ స్దానానికి బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ఈరోజు నామినే షన్ వేస్తున్న సందర్భంగా జరిగిన రోడ్ షోల్ తారకరామారావు మాట్లాడుతూ...రేవంత్ రెడ్డికి మల్కాజ్ గిరి ఎంతో ఇచ్చిందని.... అలాంటి నియోజకవర్గానికి ఆయన చేసింది ఏమీ లేదని తారక రామారావు విమర్శించారు.

NE SDP

NLG KCR ROAD SHOW LEAD

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు , మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర రావు బస్సు యాత్ర ఈరోజు నల్గోండ జిల్లా మిర్యాల గూడ నుంచి ప్రారంభం అవుతుంది. మే 10వ తేదీ వరకు 17 రోజుల పాటు జరిగే బస్సు యాత్రలో ఆయన 40కి పైగా పట్టణాల్లో రోడ్ షోలలో పాల్గొని లోక్‌సభ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు. ఈ బస్సుకు 'తెలంగాణ ప్రగతి రథం'అని నామకరణం చేశారు. ( మధ్యాహ్నం 1 గంటకు) తెలంగాణ భవన్ లో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి బయలు దేరతారు. బస్సు యాత్ర బేగంపేట , ఉప్పల్, ఎల్‌బీనగర్ మీదుగా విజయవాడ జాతీయ రహదారి చేరుకుని.., నకిరేకల్ క్రాస్ రోడ్ , నల్లగొండ, మాడుగులపల్లి మీదుగా సాయంత్రం 5 గంటలకు మిర్యాలగూడ ఫ్లైఓవర్ వద్దకు చేరుకుంటుంది. అక్కడ జరిగే రోడ్ షోలో బిఆర్ఎస్ అధ్యక్షుడు ప్రసంగిస్తారు. అనంతరం వేములపల్లి , మాడుగులపల్లి తిప్పర్తి మీదుగా రాత్రి 7 గంటలకు సూర్యాపేటకు చేరుకుని రోడ్ షోలో ప్రసంగిస్తారు. సూర్యాపేటలోనే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి రాత్రి బస చేస్తారు.

DESK

VICE PRESIDENT HYD TOUR

ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఎల్లుండి రాష్ట్రానికి రానున్నారు. ఈ పర్యటనలో ఉప రాష్ట్రపతి పలు కార్యక్రమాల్లో పాల్గోంటారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యద ర్శి శాంతికుమారి ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డీజీపీ రవిగుప్తా, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్ , గవర్నర్ కార్యదర్శి బి.వెంకటేశం , ఇతర ఉన్నతాధికారులు పాల్గోన్నారు.

DESK

KMM PARLAMENT STORY

తెలంగాణలో జరుగతున్న సార్వత్రిక ఎన్నికల్లో నియోజక వర్గాల సమాచార ధారావాహికలో భాగంగా ఈ రోజు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం గురించి తెలుసుకుందాం. ఖమ్మం

పార్లమెంట్ జనరల్ రిజర్వ్ డ్ లోక్ సభ స్థానం పరిధిలో ఖమ్మం , పాలేరు, మధిర, వైరా, సత్తుపల్లి, కొత్తగూడెం, అశ్వారావుపేట అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ రానున్న లోక్ సభ ఎన్నికల్లో ఖమ్మం పార్లమెంట్ స్థానాన్ని కైవసం చేసుకుంటాననే ధీమాగా ఉంది. ఖమ్మం లోక్ సభ స్థానంలో ప్రధాన పార్టీల బలాబలాలపై మా విలేకరి భండారు రమేష్ ప్రత్యేక కథనం అందిస్తారు.

---------- VOICE CAST--------

రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికల పోలింగ్ దగ్గర పడుతుండడంతో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ లు ప్రచార వేగాన్ని పెంచాయి. అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలో 5 స్థానాలు కైవసం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ లోక్ సభ ఎన్నికల్లో విజయంపై ధీమాగా ఉంది. జనరల్ నియోజకవర్గం కావడంతో ప్రధాన పార్టీలన్ని కూడా అగ్ర కులాల అభ్యర్థులను బరిలో నిలిపారు. సిట్టింగ్ ఎంపి స్థానం నిలుపుకోవాలని బిఆర్ఎస్ , పూర్వ వైభవం కోసం కాంగ్రెస్ , పట్టు సాధించాలని బిజెపి ఉవ్విళ్లూరుతోంది. బిఆర్ఎస్ నుంచి సిట్టింగ్ సభ్యుడిగా నామా నాగేశ్వరరావు, బిజెపి నుంచి తాండ్ర వినోద్ రావు నామినేషన్లు వేశారు. కాంగ్రెస్ అధిష్టానం నుంచి బీఫామ్ రానప్పటికీ రఘురామిరెడ్డి తరఫున నామినేషన్ వేశారు. సిట్టింగ్ స్థానాన్ని నిలుపుకోవాలని బిఆర్ఎస్ పార్టీ వ్యూహాలు రచిస్తుండగా , అసెంబ్లీ ఎన్నికల్లో సత్తా చాటిన మాదిరిగా ఎంపి స్థానాన్ని కూడా కైవసం చేసుకుంటామని కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలంటున్నారు. రాష్ట్రం, దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే మరింత అభివృద్ధి సాధ్యమవుతుంది ఆ పార్టీ నేతలు ఓటర్లను ఆకట్టుకునే పనిలో ఉన్నారు. బిజెపి టికెట్ దక్కించుకున్న ప్రముఖ పారిశ్రామికవేత్త వినోద్ రావు నామినేషన్ దాఖలు చేసి మొదలు ప్రచారాన్ని ముమ్మరం చేయగా, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తు ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు.

PTC KMM

KALESWARAM ENQUIRY

కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం అవకతవకల పై రేపటి నుంచి న్యాయ విచారణ ప్రారంభం అవుతుంది. న్యాయవిచారణలో భాగంగా హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పినాకి చంద్రఘోష్ రేపు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను సందర్శిస్తారు. ఈ మధ్యాహ్నం ఆయన హైదరాబాద్ లో నీటిపారుదలశాఖ అధికారులతో సమావేశం అవుతారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాగ్ నివేదికతో పాటు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ విభాగం అందించిన నివేదికను, జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ తొలి నివేదికను అధికారులు ఆయనకు అందచేసి.... ప్రాజెక్టు వైఫల్యాలను వివరించనున్నారు. రేపు ఆయన క్షేత్ర స్థాయిలో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు పరిశీలించి... 26, 27వ తేదీల్లో నీటిపారుదలశాఖ అధికారులతో మళ్లీ సమావేశం కానున్నారు.

DESK

VOTERS SLIPS HNK

హనుమకొండ జిల్లా పరిధిలోని ఓటర్లకు ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీని రేపటి నుంచి మే 8వ తేదీ లోపు పంపిణీ చేయనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. ఓటరు సమాచార స్లిప్పులను ఓటర్లకు బీఎల్వోల ద్వారా అందేవిధంగా చర్యలు చేపట్టాలని ఆమె అధికారులను ఆదేశించారు.

PTC HNK

INTER RESULTS

ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలను ఇంటర్ బోర్డు కార్యదర్శి బుర్రా వెంకటేశం ఈరోజు విడుదల చేశారు. మొదటి సంవత్సరంలో 60.01 శాతం ,ద్వితీయ సంవత్సరంలో 64.61 శాతం ఉత్తీర్ణులు కాగా.. ఈ ఫలితాల్లో బాలికలు పైచేయి సాధించారు. ఫస్ట్ ఇయర్ లో రంగారెడ్డి జిల్లా, సెకండ్ ఇయర్ లో ములుగు జిల్లా టాపర్ గా నిలిచాయి. ఈసారి 9 లక్షల 80 వేల 978 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా.. మొదటి సంవత్సరంలో 2 లక్షల 87 వేల , 261మంది, ద్వితీయ సంవత్సరంలో 3 లక్షల 22 వేల ,432 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. గతేడాది మే 9 న ఇంటర్ రిజల్ట్స్ విడుదల చేయగా ఈసారి ఎన్నికల

కారణంగా 15 రోజుల ముందుగానే ఇంటర్ బోర్డు ఫలితాలను ప్రకటించింది. రేపటినుంచి వచ్చే నెల 5 వరకు రీ వ్యాల్యుయేషన్ , రీ వెరిఫికేషన్ కు దరఖాస్తుకు గడువు ఇచ్చారు. మే 24 నుంచి అడ్వాన్స్ డ్సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్టు ఇంటర్ బోర్డు అధికారులు వెల్లడించారు.

పిటిసి, హైదరాబాద్

SCHOOL SUMMER HOLIDAYS

రాష్ట్రంలోని అన్ని పాఠశాలలకు ఈరోజు నుంచి వేసవి సెలవులు ప్రారంభం అయ్యాయి. జూన్ 12న పునః ప్రారంభం అవుతాయి. ఈ ఆదేశాలు అన్ని రకాల మేనేజ్‌మెంట్ల పరిధిలోని స్కూళ్లకు వర్తిస్తుందని పాఠశాల విద్యాశాఖ అధికారులు ప్రకటించారు. వేసవి సెలవుల్లో క్లాసులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

DESK

HEAT WAVES

రేపు ఎల్లుండి రాష్ట్రంలోని 9 జిల్లాల్లో వడగాలులు వీస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఖమ్మం , నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో వడగాలుల ప్రభావం ఉంటుందని తెలిపింది. వడగాలులకు సంబంధించి గురు , శుక్రవారాల్లో ఎల్లో అలర్ట్ జారీ చేయగా... శనివారం మాత్రం ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.కాగా ఈరోజు రేపు రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. నల్లగొండ జిల్లా టిక్యా తండాలో నిన్న అత్యధికంగా 45.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. భద్రాచలం, నల్గొండ జిల్లా లో బుగ్గబాయి గూడ , తిమ్మాపూర్, ములుగు జిల్లా మల్లూరు , నల్గొండ జిల్లా తిమ్మాపూర్ తో సహా పలు ప్రాంతాల్లో 44 డిగ్రీల కంటే ఎక్కువ ఉష్ణో గ్రతలు నమోదయ్యాయి. మరో రెండు రోజుల పాటు ఇదే తరహాలో ఉష్ణోగ్రతలు నమోదవుతాయని , సాయంత్రం, రాత్రి వేళల్లో ఉరుములు , మెరుపులతో

అక్కడక్కడ జల్లులు కురిసే అవకాశముంటుందని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

DESK

KENDRA MANTRI JAYASANKAR

భారత దేశం గురించి సరైన సమాచారం లేకుండా విదేశీ ప్రసార మాధ్యమాలు మన దేశంపై విమర్శలతో రాజకీయం చేస్తున్నాయని వీదేశ వ్యవహారాల శాఖ మంత్రి Dr S జైశంకర్ అన్నారు. ఆయన నిన్న హైదరాబాద్ లో మేధావులు , ప్రొఫెషనల్స్, ప్రముఖుల సమావేశంలో "Foreign Policy the India Way- from Diffidence to Confidence" అన్న అంశంపై ప్రసగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... భారత్ 'విశ్వ బంధు' అనే అలోచనను తన విదేశీ విధానంలో అనుసరిస్తోందని , దేశ ప్రజల సంక్షేమం , భద్రత అత్యంత ప్రధానమైనదని అన్నారు. కోవిడ్ సమయంలో ఈ విషయాన్ని అనుసరించి చూపినట్లు పేర్కొన్నారు. గ్లోబల్ సౌత్ స్వరం భారత్ ప్రపంచ వేదికపై వినిపిస్తోందని జయశంకర్ చెప్పారు. ఈ సందర్భంగా లోకసత్తా వ్యవస్థాపకులు జయ ప్రకాష్ నారాయణ మాట్లాడుతూ, ఆర్థిక రంగ పటిష్టత రాజకీయ స్థిరత్వం , అంతర్గత బలం వంటి అంశాలు దేశం పట్ల ప్రపంచ దృష్టిని నిర్మిస్తుందని అన్నారు. కేంద్రమంత్రి BJP రాష్ట్ర అద్యక్షులు G కిషన్ రెడ్డి మాట్లాడుతూ, దేశ భద్రత, భావితరాల భవిష్యత్ కోసం దేశ ప్రతిష్ట కోసం , అభివృద్ధి కోసం, సంక్షేమం కోసం ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

---------- MSL